701) రామక్రియ

ప॥ పలుదెరువులు నీకు బాటించజెల్లును। వొలిసి మీదాసు లవుటొకటే మాతెరువు॥

చ॥ హరి నీకు జీవరాసులందరును సరియే।సురల కెక్కుడు నీవు చూడ మాకైతే।
యిరవులు గలవు నీ కెక్కడ చూచినను। అరిదినీ శ్రీపాదాలందె మాయిరవు॥

చ॥ నందగోపాదులకెల్ల నందనుడవు నీవు।యిందరికి దండ్రివి మా కిటు నీవైతే।
అందిన శబరివిందు అఖిలభాగ్యము నీకు।చిందిన నీప్రసాదమే సిరి లిచ్చె మాకును॥

చ॥ అచ్చుగ మునులు ఋషులందరును నీబంట్లే।తచ్చినయేలికలు నీదాసులు మాకు।
యిచ్చల శ్రీవేంకటేశ యిహపరమెల్లా నీవు।చొచ్చితిమి నీమరుగు సూదివెంట దారమై॥